# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 22-11-2024** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **భారత్ – గయానా దేశాలు సాంస్కృతిక వైవిధ్యంతో అనుసంధానమై ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.**
2. **హైదరాబాద్ లో జరుగుతున్న లోక్ మంథన్ భాగ్యనగర్ 2024 కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ప్రారంభిస్తారు.**
3. **కాలుష్య రహిత ఇంధన వనరుల ఉత్పత్తికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.**
4. **ఆంధ్రప్రదేశ్‌లోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టే తీర్మానానికి శాసనసభ ఆమోదం తెలిపింది.**
5. **ప్రధానమంత్రి నరేంద్రమోదీ “మన్ కీ బాత్” కార్యక్రమం ఈ నెల 24వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది.**

==========================

భారత్ – గయానా దేశాలు సంస్కృతి, వంటకాలు, క్రికెట్ వంటి అంశాలలో అనుసంధానమై ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. గయానాలో పర్యటిస్తున్న ప్రధానమంత్రి జార్జిటౌన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రవాసభారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. గయానాలోని భారతీయ ప్రవాసులు అనేక రంగాలలో ప్రభావం చూపి, ఆ దేశ అభివృద్ధికి దోహదపడ్డారని చెప్పారు. సాంస్కృతిక వైవిధ్యం తమ బలమని రెండు దేశాలు నిరూపిస్తున్నాయని ప్రధానమంత్రి తెలియజేస్తూ,

వాయిస్ ( 30 సెకన్లు)

-------------------------

హైదరాబాద్‌లో జరుగుతున్న లోక్ మంథన్ భాగ్యనగర్ 2024 కార్యక్రమంలో ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభోపన్యాసం చేస్తారు. లోక్ మంథన్ భాగ్యనగర్ 2024 ప్రదర్శన కార్యక్రమం నిన్న ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ...లోక్ మంథన్ కార్యక్రమం భారతీయ సంస్కృతి ఔన్నత్యాన్ని పెంచే కార్యక్రమమని అన్నారు. 4 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఆరెస్సెస్ సర్‌సంఘచాలక్ డాక్టర్ మోహన్ భాగవత్ కూడా పాల్గొంటారు. మంథన్ కార్యక్రమంలో 2 వేల 5 వందల మంది ప్రతినిధులు పాల్గొంటారని మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

కాగా.. రెండురోజుల పర్యటన నిమిత్తం నిన్న సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన కోటిదీపోత్సవం కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొన్నారు.

-----------------------------

కాలుష్య రహిత ఇంధన వనరుల ఉత్పత్తికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు నెలకొల్పేందుకు ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ 1.87 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేలా రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, భవిష్యత్ అంతా పునరుత్పాదక విద్యుత్ రంగానిదేనని అన్నారు. ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా నిలిపేందుకు ఈ ఒప్పందం కీలక అడుగు అని పేర్కొన్నారు. సౌర, పవన, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి పునరుత్పాదక విద్యుత్ రంగ ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ముఖ్యమంత్రి వివరించారు.

-----------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టే తీర్మానానికి శాసనసభ అమోదం తెలిపింది. ఈ ప్రతిపాదనపై పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి శాసనసభలో ప్రతిపాదించారు. ఈ ప్రఅంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటన చేస్తూ, దేశం కోసం పోరాడిన వీరుడిని గుర్తుచేసుకోవడం అవసరమని వెల్లడించారు. మన్యంలో పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు పేరును విమానశ్రాయనికి పెట్టాలని శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానిస్తోందని ,.ఆయన స్మారక మ్యూజియంను కూడా నిర్మించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. విప్లవ వీరుడి విగ్రహం పార్లమెంటులో కూడా ఉండాలని ఆకాంక్షించారు. ఇందుకోసం ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామని ముఖ్యమంత్రి తెలియజేశారు..

-----------------------------

మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధి అవకాశాలతో పాటు, ఆ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మత్స్య శాఖ మంత్రి కే. అచ్చెన్నాయుడు తెలిపారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో నిన్న నిర్వహించిన ప్రపంచ మత్స్య దినోత్సవ వేడుకల్లో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

..వాయిస్ 30..సెకన్లు

-----------------------------

తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలకు హాల్ టికెట్లను డిసెంబర్ 9 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ - టీజీపీఎస్సీ తెలిపింది. వచ్చే నెల 15, 16 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం, మధ్యాహ్నం 2 విడతల్లో పరీక్షలు జరగనున్నాయి. ఈ నోటిఫికేషన్‌లో మొత్తం 783 గ్రూప్- 2 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ ఉద్యోగాలకు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

-----------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 116వ సంచిక ఈనెల 24వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది."మన్ కీ బాత్" కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు, సలహాలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్‌కు ఈరోజు సాయంకాలం వరకు పంపవచ్చు.

---------------------------

ప్రముఖ కర్నాటక సంగీత విధ్వాంసులు, పద్మవిభూషణ్ డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ వర్ధంతి ఈరోజు. ప్రపంచ వ్యాప్తంగా 25 వేల సంగీత కచేరీలను నిర్వహించిన ఘనత బాలమురళికి దక్కింది. 72 మేళకర్త రాగాల్లో రచనలు చేసి సంగాతాభిమానుల మన్ననలు పొందారు. తిల్లానా గానం చేయడంలో ఆయన ప్రసిద్ధి పొందారు. ఆకాశవాణిలో నిలయ విధ్వాంసులుగా చిరకాలం ఆయన సేవలు అందించారు. చలన చిత్రాల్లో ఆయన గానం చేసిన పాటలు సైతం విశేష ప్రజాదరణ పొందాయి. భక్త రామదాసు కీర్తనల ప్రచారానికి విశేష కృషి చేసిన మంగళంపల్లి బాలమురళీకృష్ణ 2016 నవంబర్ 22న తుది శ్వాస విడిచారు. వర్ధంతి సందర్భంగా ఆయన గళాన్ని ఒకసారి విందాం ...

వాయిస్ (25 సెకన్లు )

---------------------------

విద్యావ్యవస్థలో సాంకేతికతను ఉపయోగించి సత్ఫలితాలు సాధించే ప్రణాళికలు రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. అమరావతిలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి నిన్న సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలను సాధించి తద్వారా ప్రవేశాలను పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల వ్యక్తిగత అభ్యసనా సామర్థ్యాలను అంచనా వేసి, తదనుగుణంగా పాఠ్యప్రణాళిక, బోధన ఉండాలని సూచించారు. ఉపాధ్యాయుల బదిలీలలో ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు.

---------------------------

వైద్యం కోసం వచ్చే వారికి 90శాతం చికిత్స మండల కేంద్రాల్లోనే జరగాలని తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మంచిర్యాలలో 360 కోట్ల రూపాయలతో నిర్మించనున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, చికిత్స కోసం వచ్చే వారికి ప్రభుత్వ వైద్యులు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికే 7 వేలకుపైగా నర్సుల పోస్టులను భర్తీ చేసిందని, ప్రతి మండలానికి 2 అంబులెన్స్‌లు, ప్రతి 30 కిలోమీటర్లకు ఒక ట్రామా కేంద్రం ఉండేలా చర్యలు చేపడతామని మంత్రి పేర్కొన్నారు.

---------------------------

రాష్ట్రంలో పింఛన్ దారులకు పింఛన్ల పంపిణీని సరళతరం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రెండు నెలల పాటు వరుసగా పింఛన్ తీసుకోకపోయినా మూడో నెలలో ఆ మొత్తాన్ని చెల్లించే విధంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు వరుసగా మూడు నెలల పాటు తీసుకోకపోతే వారిని శాశ్వత వలసదారులుగా గుర్తించి పింఛన్ ఆపివేయడం జరుగుతుందన్నారు.

======================